గ్రామ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాలి

- ప్రజా భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ నరసింహ

సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 1 : గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను బలోపేతం చేసి పటిష్టంగా పని చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అధికారుల నెలవారీ సమీక్ష సమావేశం అనంతరం పోలీస్ ప్రజా భరోసా నూతన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్టేషన్ పరిధిలో గుర్తించిన సమస్యలపై ప్రతి బుధవారం ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యలు గుర్తించడం, చట్టాలు, భద్రతపై అవగాహన కల్పించి, సమస్యలు సృష్టించే వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో నేరాలను అదుపు చేయవచ్చన్నారు. సమీక్షలో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్ శిక్షల అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదులపై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడీ షీటర్లపై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రీఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో బుధవారం నుంచి పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని గ్రామ పోలీస్ అధికారి వ్యవస్థను బలోపేతం చేసి ప్రతి గ్రామంలో వీపీఓ ఫోన్ నంబర్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సీఐ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాన్ని గుర్తించి ప్రతి బుధవారం ఒక గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తద్వారా గ్రామంలో ఏ చిన్న ఘటన జరిగినా పోలీసులకు తెలుస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ కేసుల్లో నిపుణులు, అనుభవజ్ఞుల సలహాలు, అధికారుల సూచన తీసుకొని పరిష్కరించాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరుగకుండా పని చేయాలని రౌడీలు, కేడీలు, షీటర్స్‌పై నిఘా ఉంచి వారి ప్రస్తుత జీవన విధానాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. మళ్లీ నేరాలకు పాల్పడకుండా, సమస్యలు సృష్టించకుండా బైండోవర్ చేయాలని, సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఎఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, సీఐలు చరమందరాజు, రజిత, శివశంకర్, రాజశేఖర్, వీర రాఘవులు, రామకృష్ణారెడ్డి, రఘువీర్‌రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ఐ నారాయణరాజు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

సిబ్బందికి రివార్డు

నవంబర్ 2023లో కోదాడ పట్టణంలో ఒక ఇంట్లో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు జరిపి పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ.68వేలు సీజ్ చేసి కోర్టుకు పంపారు. సీజ్ చేసి కోర్టుకు పంపించిన రూ.68వేల నగదులో రూ.34వేలు పోలీసులకు రివార్డుగా ఇస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు బాగా పని చేసిన అప్పటి ఇన్‌స్పెక్టర్ రాము, ఎస్ఐ రామాంజనేయులు, కానిస్టేబుళ్లు ఆంజనేయులు, సతీశ్, వెంకటేశ్వర్లు, శ్రీనుకు రివార్డు నగదును ఎస్పీ అందించారు.

సమీక్షలో సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది

కార్పెంటర్ కార్మికులు ఐక్యంగా ఉండాలి : సత్యనారాయణ చారి

మాట్లాడుతున్న రేవూరి సత్యనారాయణచారి

కోదాడటౌన్, ఏప్రిల్ 1 : కార్పెంటర్ కార్మికులందరూ ఐక్యంగా ఉండి సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పట్టణ కార్పెంటర్ల యూనియన్ సంఘం అధ్యక్షుడు రేవూరి సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని ఆ సంఘం భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజస్థాన్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు తక్కువ ధరకు పనులు చేస్తుండటంతో తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులు సంఘంలో సభ్యత్వం తీసుకొని నిర్ణయించిన ధరలకే పనులు చేస్తే అభ్యంతరం లేదన్నారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లేపల్లి శ్రీధర్‌చారి, సమన్వయ కమిటీ చైర్మన్ అడ్లూరి అంజయ్యచారి, కార్యదర్శి నెల్లూరి భ్రమరాచారి, కోశాధికారి నాంచార్ల ఉపేంద్రచారి, ఉపాధ్యాక్షుడు షేక్ అలాభక్షు, జూకంటి ఉపేంద్రచారి, సతీశ్, రాముచారి, యలమంద చారి, శ్రీనివాసచారి, గంటా చారి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు పనిభద్రత కల్పించాలి : శ్రీను

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 1 : భవన నిర్మాణ కార్మికులకు పనిభద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. స్థానిక తెలంగాణ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు శీలం వేణు అధ్యక్షతన మంగళవారం జరిగిన 13వ మహాసభలో ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం సంఘం నూతన గౌరవాధ్యక్షుడు తమ్మిశెట్టి రాములు, అధ్యక్షుడిగా యలక సోమయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొమర రాజు, ఉపాధ్యక్షుడిగా పల్లపు రామకృష్ణ, కోశాధికారిగా కంచుపాటి రాంబాబు, ఉపతల నరేశ్, వెంకన్న, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కర్నె నాగయ్య, నకిరేకంటి అంజయ్య, వీర నాగేశ్వర్‌రావు, వీర స్వామి, రాకేశ్ తదితరులున్నారు.

ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డు గ్రహీతకు సన్మానం

రమేశ్‌ను సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 1 : మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సామాజిక కార్యకర్తగా జాతీయ ప్రతిభా పురస్కారం బంగారు నంది అవార్డును అందుకున్న పట్టణానికి చెందిన గుండెపంగు రమేశ్‌ను గాంధీనగర్ కమ్యూనిటీ హాల్‌లో దళిత సంఘాల నాయకులు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతబాబు మాదిగ, గంధం పాండు, కాంపాటి శ్రీను, గంధం యాదగిరి, ఏపూరి రాజు, కుడుముల లక్ష్మీనారాయణ, పుల్లయ్య, కర్ల కాంతారావు, చీమ శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి : భద్రయ్య

సూర్యాపేట అర్బన్ : హెచ్‌సీయూ భూములను కాపాడుకోల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజా సంఘాల ఐక్య వేదిక కన్వీనర్, కో కన్వీనర్ భద్రయ్య, రేపాక లింగయ్య అన్నారు. భూములపై ప్రభుత్వం చేస్తున్న చర్యలకు నిరసనగా మంగళవారం జిల్లా కేంద్రంలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూముల కోసం విద్యార్థులు మాత్రమే పోరాడుతున్నారని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని రక్షించాలన్నారు. విద్యార్థులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ కుమార్, రామనర్సయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, సైదులు, శ్రీనివాస్, రమాదేవి, కరీం, వెంకట్ పాల్గొన్నారు.

ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? : సీఐటీయూ

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ భూములకు ప్రభుత్వం రక్షణ కల్పించాల్సిందిపోయి విక్రయించడం ఏంటని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా? అని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నూతన విద్యా విధానం పేరుతో యూనివర్సిటీలు, విద్యా వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చూస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టడం వల్ల కేంద్ర ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని ఆరోపించారు. జిల్లాలో సీఐటీయూ, ఇతర ప్రజా సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

చిలుకూరులో సీపీఎం నాయకులను స్టేషన్‌కు తరలించిన పోలీసులు

పాలకవీడులో సీపీఎం నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న పోలీసులు

'అక్రమ అరెస్టులకు భయపడేది లేదు'

- హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని నిరసనకు బయల్దేరిన సీపీఎం శ్రేణుల అరెస్ట్

చివ్వెంల, ఏప్రిల్ 1 : అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, న్యాయ పోరాటాలు తమకు కొత్త కాదని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు బండమీది చందుపట్ల నుంచి హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం హెచ్‌సీయూ ఎదుట ధర్నాకు వెళ్తున్న నాయకులను మంగళవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు బాస్పంగు సునీల్, సీఐటీయూ నాయకులు ఏర్పుల అమ్మయ్య, బుర్రి వరుణ్, మధు ఉన్నారు.

నాగారం : హెచ్‌సీయూఐ భూములు వేలం వేసి, అక్రమంగా అమ్ముకోవాలని చూస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి వెళ్లకుండా నాగారం మండల సీపీఎం నాయకులను మంగళవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో స్టుఅయిన వారిలో సీపీఎం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి, మండల నాయకులు వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

అర్వపల్లి/పెన్‌పహాడ్ : జాజిరెడ్డిగూడెం మండలం సీపీఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో సీపీఐఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మండల నాయకులు ఉన్నారు. పెన్‌పహాడ్ మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అరెస్టయ్యారు.

ఆత్మకూర్.ఎస్ /సూర్యాపేటటౌన్/నడిగూడెం : ఆత్మకూర్.ఎస్ మండలంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండ వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి అవిరె అప్పయ్య, నాయకులు సానబోయిన ఉపేందర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమిరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఎరుకల నాగరాజును అరెస్టు చేశారు. సూర్యాపేటలో పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండించారు. నడిగూడెం మండలంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణను అరెస్టు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా పోరు చేస్తాం : సీపీఎం

చిలుకూరు : హెచ్‌సీయూ భూములను కాపాడడం కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరు చేస్తామని ఆ పార్టీ జిల్లా నాయకుడు జె నర్సింహరావు అన్నారు. మంగళవారం వారిని అరెస్టు చేయడంతో పోలీస్ స్టేషన్ అవరణలో మాట్లాడారు.

మేళ్లచెర్వు /పాలకవీడు/ గరిడేపల్లి : మేళ్లచెర్వు మండలంలో సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శులు మేడిపల్లి అశోక్, బావన ఆదినారాయణ, రమేశ్, నరేశ్‌ను అరెస్ట్ చేశారు. పాలకవీడు మండలంలో సీపీఎం మండల కార్యదర్శి అనంత ప్రకాశ్, నాయకులు పడగాల మట్టేశ్, సైదులు, మట్టయ్య, చంద్రయ్యను అరెస్టు చేశారు. గరిడేపల్లి మండలంలో సీపీఎం నాయకులు తుమ్మల సైదయ్య, దోసపాటి భిక్షం, సుధాకర్, బి.శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో సీపీఎం నాయకులు

పెన్‌పహాడ్‌లో..

యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలి : సైదులు

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

చింతలపాలెం, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూలో 400 ఎకరాల భూమిని వేలం వేయడం ఆపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు అన్నారు. ఈ మేరకు యూనివర్సిటీ విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులపై లాఠీచార్జిని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సుందర మౌళేశ్వర రెడ్డి, నాయకులు పుల్లయ్య, జానిమియా, వెంకన్న మస్తాన్, మోహన్‌రెడ్డి, సైదా, సాయి, జంగల్‌మియా ఉన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తూ నేడు ఆందోళన : సీపీఎం

మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 1 : హెచ్‌సీయూ విద్యార్థులపై, ఎస్ఎఫ్ఐ విద్యార్థి, సీపీఎం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీయూ భూముల రక్షణకై పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా జిల్లా వ్యాప్తంగా నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజాపోరాటాలు, నాయకులపై నిర్బంధం పెరిగిందని విమర్శించారు. ప్రభుత్వ మనుగడ కోసం సర్కార్ భూములను విక్రయించుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల హెచ్‌సీయూ భూమి అమ్మకాన్ని వెంటనే విరమించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నేడు సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం

వీర రాఘవులుకు ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 1 : మండల పరిధిలోని కాపుగల్లు గ్రామనికి చెందిన బొమ్మగాని వీరరాఘవులు ఓ ప్రమాదంలో గాయపడగా రెండు కాళ్లు విరిగాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు మంగళవారం బాధితుడిని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బాడిస వెంకట్, కటికల సతీశ్, నాగరాజు, సాయిబాబు, ఓర్సు గోపి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 1 : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన దేశగాని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటేశ్వర్లుతో పాటు 2003-04లో పదో తరగతి కలిసి చదువుకున్న తోటి మిత్రులు క్వింటా బియ్యం, రూ.12వేల నగదును ఆయన భార్య దేశగాని మహేశ్వరికి మంగళవారం అందించారు. కార్యక్రమంలో స్నేహితులు కిన్నెర బాలకృష్ణ, మహ్మద్ జాని, సముద్రాల కిశోర్, పేరూరి పురుషోత్తం, రంగినేని శ్రవణ్, శ్రీలక్ష్మి, చంద్రకళ, సంధ్య, చిరు సైదులు, ఒగ్గు జానయ్య పాల్గొన్నారు.

5న సూర్యాపేటకు మందకృష్ణ మాదిగ : శ్రీరాములు

మాట్లాడుతున్న చిన శ్రీరాములు మాదిగ

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 1 : ఏప్రిల్ 5న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పట్టణానికి రానున్నట్లు జగ్జీవన్ రామ్ భవన ఆవిష్కరణ కమిటీ ప్రధాన కార్యదర్శి చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ అన్నారు. ఎంఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి ముల్కలపల్లి రవి మాదిగ అధ్యక్షతన జగ్జీవన్ రామ్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు, వల్లపట్ల కృష్ణ, ఎర్ర వీరస్వామి, బోడ శ్రీరాములు, గంట భిక్షపతి, మేడి కృష్ణ, బొజ్జ వెంకన్న, తాటిపాముల నవీన్, కొంగల సైదులు ఉన్నారు.

నిఖిల్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

నిఖిల్‌రెడ్డి విగ్రహావిష్కరణ

- హాజరైన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ పట్టణ నాయకుడు వెన్న రవితేజరెడ్డి సోదరుడు వెన్న నిఖిల్‌రెడ్డి చిన్న వయస్సులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాసరబాద గ్రామ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గండూరి ప్రకాశ్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, సవరాల సత్యనారాయణ, తాహేర్ పాషా, బూరబాల సైదులు, వల్లాసు జాని, బత్తుల జాని, గాలి సాయికిరణ్, ఈదుల యాదగిరి, నిఖిల్‌రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీశ్‌రెడ్డి, మాధవి పాల్గొన్నారు.

పలుచోట్ల సన్న బియ్యం పథకం ప్రారంభం

తుంగతుర్తి : సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

తుంగతుర్తి /నాగారం /నూతనకల్/అర్వపల్లి /మద్దిరాల : అర్వపల్లి, తుంగతుర్తి, నూతనకల్, మద్దిరాల మండల కేంద్రాలతో పాటు నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రేషన్ షాపు నంబర్ 5లో మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేల్ సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు.

సూర్యాపేటటౌన్/చివ్వెంల /పెన్‌పహాడ్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48వ వార్డులో, మండల పరిధిలోని తాళ్లకాంపాడ్, ఎండ్లపల్లి గ్రామాల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చివ్వెంల మండల కేంద్రంలో గఆర్డీఓ వేణు మాధవరావు, పెన్‌పహాడ్‌లో తాసీల్దార్ ధరావత్ లాలూనాయక్, ఆత్మకూర్.ఎస్ మండలంలోని ఏనుబాముల, నెమ్మికల్, కోటినాయక్‌తండాల్లో తాసీల్దార్ హరి కిశోర్‌శర్మ ప్రారంభించారు.

మునగాల/ కోదాడటౌన్ /మోతె /అనంతగిరి : మండల కేంద్రంలోని రేషన్ షాపులో తాసీల్దార్ ఆంజనేయులు పంపిణీ చేసి మాట్లాడారు. కోదాడ పట్టణంలో 29వ వార్డు ఆయాజ్‌నగర్, 35 నయానగర్, 13వ వార్డు రేషన్ షాపుల్లో ఆర్డీఓ ఆర్ సూర్యనారాయణతో కలిసి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, టీపీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మోతెలో తాసీల్దార్ శ్రీకాంత్ సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. అనంతగిరి మండలంలోని అమీనాబాద్‌లో రేషన్ షాపులో ఆర్డీఓ సూర్యనారాయణ ప్రారంభించారు.

మేళ్లచెర్వు /మఠంపల్లి/ నేరేడుచర్ల/ గరిడేపల్లి : మేళ్లచెర్వు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో తాసీల్దార్ జ్యోతి, మఠంపల్లి మండల వ్యాప్తంగా తాసీల్దార్ మంగా రాథోడ్, గరిడేపల్లి మండల కేంద్రంలో తాసీల్దార్ బండ కవిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7 రేషన్ దుకాణాల్లో, మండలంలోని 19 దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు. తాసీల్దార్ సురిగి సైదులు, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి నాయకులు హాజరయ్యారు.

సేవే లక్ష్యం : ఎన్ఎస్ఎస్

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేట అర్బన్/ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 1 : సేవే లక్ష్యంగా ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పనులు చేస్తున్నారని ప్రోగ్రాం ఆఫీసర్ మధు అన్నారు. మండల పరిధిలోని ఎనుబాములలో మంగళవారం రెండో రోజులో భాగంగా గ్రామంలో చెత్తను తొలగిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆఫీసర్లు సృజన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువును పొడిగించాలి : వీరస్వామిగౌడ్

మాట్లాడుతున్న పంతంగి వీరస్వామిగౌడ్

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 1 : ఎల్ఆర్ఎస్ గడువును రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు నెలలు పొడిగించాలని జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు పంతంగి వీరస్వామిగౌడ్ డిమాండ్ చేశారు. ఆ సంఘం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేవంలో ఆయన హాజరై మాట్లాడుతూ మార్చి 31 వరకే ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు గడువు ప్రకటించడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో బలవంతంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు. సమావేశంలో సంఘం పట్టణ అధ్యక్షుడు జలగం సత్యంగౌడ్, జిల్లా గౌరవసలహాదారు దేవత్ కిషన్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కోశాధికారి పాలసైదులు, జిల్లా కార్యదర్శి కంభంపాటి అంజయ్య, ఆకుల మారయ్య, పట్టేటి కిరణ్ ఉన్నారు.

సంక్షేమ బోర్డు పరిరక్షణే ధ్యేయం : శ్రీనివాస్‌రావు

మాట్లాడుతున్న మేకల శ్రీనివాస్‌రావు

గరిడేపల్లి, ఏప్రిల్ 1 : సంక్షేమ బోర్డు పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని దిడ్డి సత్యనారాయణ భవన్ సంఘం కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంఘం 6వ మహాసభలో ఆయన హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. యడవల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి, జెట్టి ప్రసాద్, నాయకులు రమేశ్, మస్తాన్, రవి తదితరులున్నారు.

సన్న బియ్యం కేంద్ర ప్రభుత్వానివే : బీజేపీ

నేరేడుచర్ల, ఏప్రిల్ 1 : రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పుకునే 6 కేజీల సన్న బియ్యంలో 5 కేజీలకు కేంద్ర ప్రభుత్వమే పెట్టుబడి పెడుతుందని బీజే